

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,7 నవంబర్ 2025

8 పేజీలు


## నరసాపురం వరకు
# తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

- గుడివాడ,భీమవరం టౌన్ స్టేషన్లలోను హాల్ట్
- ఫలించిన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ కృషి
- రైలు ప్రారంభించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర రైల్వే శాఖ



**భీమవరంమేజర్‌న్యూస్:** కేంద్రఉక్కుభారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గత కొన్ని నెలలుగా చేస్తున్న అవిశ్రాంత కృషి ఫలితంగానర్సాపురం పార్లమెంటు నియోజక వర్గానికి తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు చెన్నై (ఎంజీఆర్ చెన్నై సెంట్రల్) నుండి విజయవాడ వరకు నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్లు: 20677/20678)ను నర్సాపురం వరకు పొడిగిస్తూ కేంద్ర రైల్వేశాఖనుండి దక్షిణ మధ్య రైల్వేకు గురు వారం ఉత్తర్వులు జారీ చేసింది.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపురం ప్రాంతానికి తీసుకురావడం కోసం కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్విని వైష్ణవ్‌తో,రైల్వే ఉన్నతాధికా రులతో శ్రీనివాసవర్మ పలుసార్లు సమావేశమై నర్సాపురం ప్రాంతానికి వందే భారత్ ఆవశ్యకతను బలంగా తెలియజేశారు.సాంకేతిక ఇబ్బందులు పరిష్కారం అయ్యేలాఅధికారులమధ్య సమన్వయానికి కృషి చేశారు.ఈ రైలు పొడిగింపుతో పశ్చిమ గోదావరి జిల్లా వాసులతోపాటు కోనసీమ వాసులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడనుంది.నర్సాపురం వరకు పొడిగించిన ఈ మార్గంలో గుడివాడ,భీమవరం టౌన్ స్టేషన్లలో ఈవందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగుతుంది. రైలు నంబర్ 20677ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుండి నర్సాపురం వరకు,అలాగే రైలు నంబర్ 20678 నర్సాపురం నుండి ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ వరకు నడవనుంది.చెన్నైలో 5.30గంటలకు బయలుదేరి (20677 నెంబర్)రైలు రేణిగుంట, గూడూరు, నెల్లూరు,ఒంగోలు, తెనాలిస్టేషన్లో ఆగుతూ విజయ వాడలో 11.45 గంటలకు,

- తరువాయి 2లో..

# పల్లెకు పట్టాభిషేకం!

- రూపుమారానున్న పంచాయతీలు
- మున్సిపాలిటీ తరహాలో విభాగాలు - ఇక రూర్బన్ పంచాయతీలు
- కార్యదర్శి కాదు - ఇక పిడివో - మరి ఖాళీల భర్తీ సంగతి ఏమిటో ?




**ఏలూరు,సూర్యప్రతినిధి :** ఒకప్పుడు పల్లెలు అత్యంత కీలకం. స్థానిక పాలనకు నిలువటద్ధం. రాను రాను పల్లెలను నిలువునా దిగజార్చారు. సర్పంచ్ దగ్గర నుంచి గ్రామ పాలన మూలన పడేసారు. ఎన్నికలు వస్తే తప్ప పల్లె వైపు చూసే వారే కాదు. ఇప్పుడు పల్లె స్వరూపం మార్చేందుకు.. క్షేత్ర స్థాయి నుంచే పాలన వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేసింది.ఇప్పటి వరకు ఉన్న క్లస్టర్ వ్యవస్థను రద్దుచేసింది. ఇక పంచాయతీలే పరిపాలన యూనిట్స్‌గా ఉత్తర్వులు ఇచ్చింది. దీనితో జిల్లాల వారీగా పంచాయతీలలో పెనుమార్పులు జరగనున్నా యి. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా లో ఇక కొత్త పంచాయతీ పాలన కనిపించనుంది.

**- కార్యదర్శి కాదు - పిడివో -** తాజాగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో పంచాయతీ ల స్వరూపం పూర్తిగా మారనుంది. ఇప్పటి వరకు కొన్నింటిని కలిపి క్లస్టర్‌గా వ్యవహరించే వారు.ఈ పద్ధతికి తెరపడింది. ఇకముందు ప్రతి పంచాయతీని స్వతంత్ర పాలన యూనిట్‌గా నిర్ణయించి ఆ ఎక్కడికక్కడ అభివృద్ధి కి పెద్ద పీట వేస్తారు. ఇప్పటి వరకు పంచాయతీ కార్యదర్శిగా ఉన్న వారే అన్నీ చూసుకునే వారు.ఆ వివరాలను క్లస్టర్‌లో నమోదు చేసేవారు.తాజా విధానం ప్రకారం ప్రతిపంచాయతీలోను కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయి.ప్రతి పంచాయతీ లోను మున్సిపాలిటీ తరహాలోనే వివిధ విభాగాలు ఉండబోతున్నాయి.అంటే పంచాయతీ అనే చిన్న చూపుపోయి ప్రత్యేకంగా అన్నీసమాకుర్చు కుంటాయి. పంచాయతీలలో ఇక ముందు పారిశుధ్యం, వీధి దీపాలు,గ్రామీణ ప్రణాళిక, ఆదాయం ,పన్ను వసూళు ,,తాగునీటి సరఫరా,ఇంజినీరింగ్ వంటి విభాగాలు ఏర్పాటు చేయటమే కాకుండా తగిన సిబ్బందిని నియమిస్తారు. దీనితో

- తరువాయి 2లో..

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏకి
# ఘోర ఓటమి తప్పదు

- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీ.వీ.రాఘవులు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏఘోరంగా ఓడిపోబోతుందని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు చెప్పారు. సిఐటియు రాష్ట్ర సదస్సులో పాల్గొనేందుకు ఏలూరు విచ్చేసిన రాఘవులు తనను కలిసిన మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ తీవ్రమైన ప్రజావ్యతిరేకత బీహార్లో ఎన్డీఏ సర్కార్‌పై ఉందన్నారు అందువల్ల ఈఎన్నికల్లో ఎలాగైనా ఘట్టెక్కాలని బిజెపి చేయని కుట్రలు కుతంత్రాలు లేవని అన్నారు.ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన బిజెపి ఏతర ఓటర్లను వేరు వేసేందుకు ఎలక్షన్ కమిషన్ బిజెపికి అనుబంధంగా పనిచేస్తుందని విమర్శించారు.

- తరువాయి 2లో..





# డొక్కా సీతమ్మ మధ్యాహ్న
# భోజన పథకం ఆకస్మిక తనిఖీ

- ఆహార పదార్థాలను రుచిచూసిన జిల్లా కలెక్టర్ నాగరాణి

**భీమవరం,మేజర్‌న్యూస్:** విద్యార్థులు సమతుల్యమైన పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణం గునుపూడి పి.ఎస్.ఎం బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మధ్యాహ్న సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. 936 విద్యార్థులు కలిగిన ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరూ వరుస క్రమంలో వచ్చి ఆహారపదార్థాలను వడ్డించుకుని భుజించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ నేల మీద కూర్చుని సహపంక్తి భోజనం చేస్తూ పిల్లలని కుశల ప్రశ్నలతో ఉత్సాహపరిచారు. గుడ్డు ప్రతిరోజు ఆహారంలో ఎందుకు తీసుకోవాలి, గుడ్డుతినడంవల్ల ఏయే పౌష్టికవిలువలు మీకు అందుతాయి అని ప్రశ్నించారు.గుడ్డుతో పాటు తృణముల ధాన్యాలలో కూడా సమానమైన పౌష్టిక విలువలు ఉంటాయని గుడ్డుతో పాటు, ఏదో ఒక రూపంలో పప్పును కూడా భుజించాలని

- తరువాయి 2లో..

## జిల్లాలో ఖచ్చితత్వంతో
# కూడిన ఓటర్ల జాబితా

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు తెలిపిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో ఖచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితా రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ కి తెలిపారు. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వలసలు, ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో ఓటర్లు నమోదు, చనిపోయిన ఓటర్లను తొలగించకపోవడం వంటి

- తరువాయి 2లో..

# డేటా డ్రివెన్ గవర్నెన్స్ అత్యంత కీలకం

– సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పాలనలో భవిష్యత్తులో డేటా డ్రివెన్ గవర్నెన్స్ అత్యంత కీలకంగా మారుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. డేటా డ్రివెన్ గవర్నెన్స్ పై రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు,జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో గురువారం సాయంత్రం సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో డేటా ఆధారిత పాలనలో పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ భవిష్యత్తులో రాష్ట్ర పాలనలో ప్రజలకు మెరుగైన,వేగవంతమైన సేవలందించడంలో డేటా ఆధారిత పాలన అత్యంత ప్రభావం చూపిస్తుందన్నారు. ఏలూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గోడ,డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు,జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.




# జిల్లాలో ఖచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితా

**మొదటిపేజి తరువాయి**

అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం , వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారి సూచనలు, ఫిర్యాదులను తీసుకుని ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని, ఫారం–7దరఖాస్తు పరిష్కారానికి క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ధృవీకరించుకోవాల న్నారు. ఎన్నికల ఫోటో ఓటరు గుర్తింపు కార్డులను నూరుశాతం పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు ఎరువులు పంపిణీ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** వర్జీనియా పొగాకు రైతులు పొగాకు పంటకు ఎరువులను సక్రమంగా వేసుకొని నాణ్యమైన పొగాకును పండించాలని పలువురు టుబాకో బోర్డు అధికారులు,రైతు సంఘాల నాయకులు తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గురువారం డీసీఎంఎస్ ద్వారా పొగాకు రైతులకు ఎరువుల పంపిణీ ప్రారంభమైంది. ఈకార్యక్రమంలో క్రాస్ కమిటీ వైస్ చైర్మన్ ఆక్షన్ సూపరిటెండెంట్ శ్రీహరి,నోడల్ ఆఫీసర్ ప్రశాంత్,రెండో వేలం కేంద్రాల రైతు సంఘాల అధ్యక్షులు సత్రం వెంకట్రావు,పరిమి రాంబాబు, కరాటం రెడ్డి బాబు,ఏడిఏ బుచ్చి బాబు,ఎటిడిసిఎంఎస్ సేల్స్ మాన్ లు ,రైతులు పాల్గొన్నారు రైతులందరూ త్వరగా వచ్చి ఎరువులు తీసుకువెళ్లాలని వారు కోరారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఆకస్మిక తనిఖీ

**మొదటిపేజి తరువాయి**

సూచించారు. విద్యార్థి దశలోనే మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శారీరకంగా మానసికంగా ఎదుగుదల ఉంటుందని తద్వారా చదువుల్లో ఆటల్లో చురుగ్గా రాణించగలరని విద్యార్థులకు హితవు పలికారు. తల్లిదండ్రులు కూడా గ్రహించి విద్యార్థులుపాఠశాలనందే భోజనం చేసేలా ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలనందే తీసుకోవాలని తెలిపారు. గురువారం మెనూప్రకారం వెజ్‌పలావ్,బంగాళదుంపకుర్మా,ఉడికించిన గ్రుడ్డు, రాగిజావ అందించడం జరిగిందన్నారు.

ఆహార పదార్థాలను ఎప్పుడు మూతలతో కప్పిఉంచాలని,ఈగలు,దోమల కారణంగా అనారోగ్యం దరిచేరవచ్చు అన్నారు. వంటశాలలో బల్లులు, బొద్దింకలు చేరకుండా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లా అంతట మధ్యాహ్నం భోజనం అమలు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు వారు జిల్లా కలెక్టర్కు నివేదించారు. ఈ సందర్భంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ అరవవల్లి రాంబాబు, ప్రధానోపాధ్యాయులు బివిఎస్ఎస్ సాయి ప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తు తెలియని యువకుడు మృతి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** గుర్తుతెలియని వ్యక్తి ఈస్ట్ కోస్ట్ రైలు నుండి జారిపడి మృతి చెందిన ఘటన ఏలూరు గిలకల గేటు సమీపంలో గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.

ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులకు అతని వద్ద వివరాలు ఏమీ లభించలేదు, వివరాలు తెలిసిన వాళ్ళు రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసన్ సంప్రదించాలని సూచించారు.

# తూర్పుకాపు విద్యార్థులకు ఓబిసి సర్టిఫికెట్ల జాప్యం

– నివారించాలని జిల్లా కలెక్టర్ నాగరాణికి వినతి

**భీమవరం,మేజర్ న్యూస్ :** తూర్పుకాపు విద్యార్థులకు ఓబీసీ సర్టిఫికెట్లు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యంపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి దృష్టికి విషయం తీసుకెళ్లారులో పింటి చిరంజీవి. జిల్లాలోని పలు మండల రెవెన్యూ కార్యాలయాల్లో ఉత్తరాంధ్ర నుంచి మైగ్రేషన్ సర్టిఫికెట్లు సమర్పించినా, అధికారులు ఓబీసీ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆలస్యం చేస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సర్టిఫికెట్ జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్కు లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా తూర్పుకాపు విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో బాకూరు నిరంజన్,శిడగం శ్రీనివాస్,దాసరి పెంటయ్య, సిరిపురపు వేణు, పాండ్రంకి శ్రీనివాస్, మునకాల సత్యనారాయణ, చిల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## నరసాపురం వరకు తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

**మొదటిపేజి తరువాయి**

మధ్యాహ్నం 12:34 గంటలకు గుడివాడ, 1:29గంటలకు భీమవరం టౌన్ చేరుకుని మధ్యాహ్నం 2:10 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 20678 నెంబర్ రైలు నర్సాపురం నుండి మధ్యాహ్నం 2:50 గంటలకు బయలుదేరి 3:19 గంటలకు భీమవరం టౌన్ చేరుకుని, 4:09 గంటలకు గుడివాడ చేరుకుని, 4:50 గంటలకు విజయవాడకు చెన్నైకు రాత్రి 23.45గంటలకుచేరుకుంటుంది. అధికారిక ప్రారంభ తేదీని రైల్వేశాఖ అతిత్వరలో తెలియజేయనుంది. నర్సాపురం తొలివందే భారత్‌కు కేంద్ర రైల్వేశాఖ ఆమోదం తెలపడంతో పాటు ఈరైలుసర్వీస్ ప్రారంభించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నరసాపురం ప్రాంత ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నరసాపురం ప్రాంతానికి తొలి వందే భారత్ రైలు తీసుకురావడానికి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ చేసిన కృషిని వారు అభినందిస్తున్నారు.

# పల్లెకు పట్టాభిషేకం!

**మొదటిపేజి తరువాయి**

మున్సిపాలిటీలకు ఏ మాత్రం తీసిపోని రీతిలో పల్లెలని మార్చబోతున్నారు. **గ్రేడులుగా విభజన–** ఏలూరు,పశ్చిమ గోదావరిజిల్లాల్లో ఉన్న పంచాయతీలను గ్రేడుల వారీగా విభజియిస్తారు. పంచాయతీలను గ్రేడ్ 1 నుంచి రూర్బన్‌గా నాలుగుగా విభజిస్తారు. పంచాయతీ కార్యదర్శి హోదాను ఇక ముందు పంచాయతీ అభివృద్ధి అధికారి (పిడివో)గా మారనుంది. అలాగే గ్రేడ్–1 పంచాయతీలకు ఇది వర్తిస్తుంది. ఏలూరు జిల్లా లో 547 పంచాయతీలు, పశ్చిమ గోదావరిలో 409 పంచాయతీలు ఉన్నాయి. వీటిని గ్రేడ్‌లు మార్చి. తదుపరి సరికొత్త గా మార్చేస్తారు. రూర్బన్ పంచాయతీ లలో పని చేసే వారి స్థాయి, హోదా పెంచనున్నారు. ఏలూరు జిల్లాలో గ్రేడ్–1 పంచాయతీలు 99, గ్రేడ్–2 పంచాయతీ లు 211, గ్రేడ్–3 పంచాయతీలు 221 ఉన్నాయి. చాలకాలం తరువాత పంచాయతీపాలనలో స్వయం ప్రతిపత్తికి నిర్ణయం తీసుకోవటం మాత్రం ఒకింత హర్షం వ్యక్తమౌవుతోంది. గత కొన్నేళ్లగా దిగజారిబోయిన పల్లె ప్రతిష్ట కొంతలో కొంత మెరుగవటం మంచి పరిణామం. **ఖాళీల మాటేంటి ?–** ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి ఖాళీల సంఖ్య భారీగానే ఉంది. చాలా చోట్ల డెప్యూటేషన్‌తో అనేకమంది పని చేస్తున్నారు. ఖాళీ లు భర్తీ చేయాలని డిమాండ్ ఎలాగూ ఉంది. అయితే ఇప్పుడు పంచాయతీ లలో మార్పులు చేర్పులకు ప్రభుత్వం ఎప్పటి లోపు చర్యలు కు దిగుతున్నదనేదే ప్రశ్న

## బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏకి ఘోర ఓటమి తప్పదు

**మొదటిపేజి తరువాయి**

రాష్ట్రంలో పెట్టుబడులు వేలకోట్ల రూపాయలు వస్తున్నాయని ఆర్భాటపు ప్రచారం తప్ప ఆచరణలో అటువంటి పరిస్థితి కనపడటం లేదన్నారు గూగుల్ డేటాబేస్ సెంటర్‌రావడం మంచిదేనని కేవలం 300ఉద్యోగాలు కోసం ఉపయోగించే విద్యుత్తు నీరురాయితీలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని అన్నారు రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారం సరిగా లేదన్నారు కేంద్రం కేంద్రం నుండి నిధులు సాధించడం మానేసి విదేశీ నిధులను పెట్టుబడులని ప్రజలను ఏమార్చడం సరికాదన్నారు అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం ఏమాత్రం సరిపోదు అన్నారు కేంద్రంతో ఫెడరల్ వ్యవస్థకోసం విరోచితంగా పోరాడిన చరిత్ర ఆంధ్రదేశానికి ఉందన్నారు చంద్రబాబు పవన్‌కళ్యాణ్ పోటీపడి మోడీ భజనలు మునిగి తేలుతున్నారని ఇది ఆంధ్రప్రదేశ్‌కు ఏమాత్రం మంచి చేయదని చెప్పారు.

గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేంద్రం అడుగులకు మడుగులొత్తడంలోనే కాలం వెళ్లదీస్తున్నా యని ఎద్దేవా చేశారు ప్రజా పోరాటాలు నిర్బంధించడంలో జగన్ చంద్రబాబు మధ్య తేడా ఏమీ లేదని చెప్పారు. ఉద్యోగ కార్మిక కర్షక ప్రయోజనాల కోసం తెలుగుదేశం ప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదన్నారు పని గంటల పెంపు వంటి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని విమర్శించారు కార్పొరేట్ కంపెనీలకు వేలాది ఎకరాలు రాయితీలు పేరుతో కట్టపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధపడటం సరికాదన్నారు.

ప్రజా సమస్యలపై రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ లింగరాజులింగరాజు కే శ్రీనివాస్ సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి రుణం తీర్చుకుంటాం





**పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ ఎస్వికెపి డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాల అలనామన్‌లో స్వర్ణోత్సవాలలో భాగంగా పెనుగొండ, మార్టేరు పంచ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు అధ్యక్షతన పూర్వ విద్యార్థుల సమీకరణ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈకళాశాల యాజమాన్యం అపారమైన కృషి పట్టుదల వలన అనేక విజయాలను అధిరోహిస్తూ 50 వసంతాలను పూర్తిచేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని దీనికి ఈ కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులను అనేక మందిని సమీకరించి వారి సహాయ సహకారాలతో స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు తాడి నాగిరెడ్డి మాట్లాడుతూ కళాశాల స్థాపించిన తొలి రోజుల్లో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని దినదినాభివృద్ధి చెంది అనేకమందికి భావి జీవితాన్నిచ్చి 50 సంవత్సరాలు పూర్తయిందని దీనిలో అందరూ పాల్గొని సహకరించాలని కోరారు. ఈసమావేశంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ కళాశాల తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాలోని విద్యార్థులకు ఎంతో సేవ చేసిందని విద్యనభ్యసించి విదేశాలలో స్థిరపడిన స్వర్ణోత్సవాలలో పాల్గొని ప్రతి ఒక్కరు కళాశాల అభివృద్ధికై కృషి చేసి, స్వర్ణోత్సవాలు జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మార్టేరు సర్పంచ్ కర్రి వేణుబాబు, నెగ్గిపూడి గ్రామ పూర్వ సర్పంచ్ ప్రస్తుత ఎంపీపీ భాస్కర్ రెడ్డి, పెనుగొండ గ్రామ సర్పంచ్ శ్రీమతి నక్క శ్యామలసోని, సిద్ధాంతం గ్రామ సర్పంచ్ చంటిబాబు ఈ సమావేశంలో ప్రసంగించి కళాశాలకు తమ వంతు సహకరిస్తామని కళాశాలలో చదువుకున్నందుకు చదువులతల్లి రుణం తీర్చుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థి విశ్రాంత తెలుగు విభాగాధిపతి రంకిరెడ్డి రామమోహనరావు, సుబ్రమణ్యం, వారధి రమణ,పరిసర ప్రాంతాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు చట్టాలపై తమ భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై మదీనా భాషా తెలిపారు. భీమడోలు హై స్కూల్ వేదికగా గురువారం విద్యార్థులకు పోక్సో,సైబర్ నేరాలు,బాల్య వివాహాలు-అనర్థాలు,సోషల్ మీడియా- భద్రత, ఇతర అంశాల గురించి అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పద్మజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోక్సో చట్టాల ప్రాముఖ్యత, లైంగిక వేధింపులు-భద్రత, ఈ విషయమై సంప్రదించవలసిన వారి వివరాలు గురించి తెలియజేశారు. సోషల్ మీడియా ను సమాచార సేకరణకు, జ్ఞానం సంపాదించేందుకు మాత్రమే వినియోగించాలని కోరారు. వ్యక్తిగత సమాచారం నమోదు విషయమై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెప్పారు .ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో వేధింపులు- రక్షణ, భద్రత గురించి చెప్పారు.చట్ట విరుద్ధమైన బాల్య వివాహాలను అరికట్టటం దీనికోసం సమాచారం అంద జేయవల్సిన సంబంధిత శాఖల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ సచివాలయ బాధ్యులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాముడూరులో కోటి సంతకాల సంతకాల సేకరణ



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ మాముడూరులో కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు పాముల వినోద్ కుమార్, దాట్ల చంటి రాజు,ఎంపీ రాజు,గూడూరి పెంటయ్య, నందమూరి విల్సన్, బొక్క యుగంధర్, గొట్టుముక్కల ధర్మయ్య,మాజీ వాలంటీర్ బుంగా సోని,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెయింటర్స్ భవనానికి ధర్మారావు ఫౌండేషన్ 100 సిమెంట్ బస్తాలు వితరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** పాలకొల్లులో ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ నూతనంగా నిర్మిస్తున్న ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణానికి అవసరమైన 100 సిమెంట్ బస్తాలను ధర్మారావు ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా అందజేశారు.

మంత్రి, ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్ రామా నాయుడును సంఘ భవన నిర్మాణానికి సిమెంట్ బస్తాలను ధర్మారావు ఫౌండేషన్ నుంచి ఇప్పించమని కోరగా సమకూర్చారు. సిమెంట్ బస్తాలను ఫౌండేషన్ సభ్యులు ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ తమ సంఘ భవన నిర్మాణానికి సిమెంట్ బస్తాలు ఇప్పించాలని కోరగా వెంటనే ఇచ్చే ఏర్పాటు చేస్తానని చెప్పి పంపించినందుకు మంత్రి రామానాయుడు కు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రావూరి వెంకట అప్పారావు,పీతల శ్రీనివాస్,పెచ్చెట్టి బాబు,గండేటి వెంకటేశ్వరరావు,మేడిశెట్టి కేశవ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేలం రవి అధికారి పవన్ కుమార్ బొప్పే దుర్గాప్రసాద్ షణ్ముఖరావు జివిఎన్ వల్లూరి రామబ్రహ్మం కెల్లా శేషు చెరుకూరి అంజి గుట్టుపల్లి యేసు రాజు బిరుదుకోట సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఐటీడీఏ ప్రాంతాన్ని ఒక జిల్లా చేయాలి



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రతి ఐటీడీఏ ప్రాంతాన్ని ఒక జిల్లా చేయాలని,జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమయంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసామని జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్,ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ మొడియం శ్రీనివాసరావు చైర్మన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతం అంతా ఒక జిల్లాగా లేదా రెండు మూడు జిల్లాలుగా చేయాలని 2014 నుండి ఆదివాసీల డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం పూర్వపు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాన్ని, విలీన మండలాలను కలిపి ఒక జిల్లా చేయాలనేది మొదటి నుంచి తమ డిమాండ్ అని అన్నారు. అలా కుదరకపోతే పోలవరం, రంపచోడవరం రెండు నియోజకవర్గాల ను కలిపి రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర పేరుతో ఆదివాసి జిల్లా చేయాలనేది ప్రస్తుత డిమాండ్ అని తెలియజేశారు. పోలవరం నియోజకవర్గాన్ని ఒకజిల్లా చేసేటట్లయితే బుట్టాయిగూడెంను జిల్లా కేంద్రంగా చేయాలని ఆయన కోరారు. అలాగే గోపాలపురం, కొయ్యలగూడెం, టీ నర్సాపురం మండలాల్లో ఉన్న 28 ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మత్స్యశాఖ కమిషనర్ ని కలిసిన కార్పొరేషన్ చైర్మన్



**అమరావతి,నరసా పురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొం టున్న సమస్యలు వారికి కావ లసిన పనిముట్లు తదితర విషయాలకు సంబ ంధించిన వివరాలను మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్‌కు మత్స్య శాఖ అభివృద్ధి కార్పొరేషన్ కొల్లు పెద్దిరాజు అందజేశారు. గురువారం అమరావతిలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల సమస్యలను తీర్చి మత్స్యకారులు ఆర్థికంగా స్థిరపడే విధంగా చేయాలని కోరారు. వారిఅవసరాలు త్వరగా తీర్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

## అర్హులకు పెన్షన్‌లు ఇవ్వాలి : టిడిపి నేత మేఘాలదేవి



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్‌న్యూస్ :** వితంతువు, వికలాంగుల పెన్షన్ లకు ,ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్న నేటికీ మంజూరు కాలేదని గత ప్రభుత్వ హాయంలో జరిగినటువంటి నిర్లక్ష్య ధోరణి , తప్పిదాల వల్ల మాకు ఎలాంటి పెన్షన్ అందడం లేదని కొయ్యలగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న అశోక్ నగర్‌కి చెందిన మహిళలు రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాలాదేవి వద్ద తమ గోడును వ్యక్తపరిచారు.

ఈ సందర్భంగా మేఘాదేవి స్థానిక సచివాలయ సిబ్బందితో పెన్షన్ మంజూరు కాకపోవడానికి గల కారణాలు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం మీకు భరోసాగా ఉంటుందని,త్వరలో మీకు అన్ని పెన్షన్లు మంజూరు అయ్యేలాగా కృషి చేస్తానిమహిళలకు తెలిపారు. ఈకార్యక్రమం లో వార్డు. నెంబర్ జానా జగ్గారావు, పలువురు మహిళలు వికలాంగులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి హోప్ మినిస్ట్రీస్ కృషి



**– కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** : హెూప్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ మహిళల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని శాసనసభ్యులు చిర్రి బాలరాజు కొనియాడారు. గురువారం మండలం లో దర్భగూడెం గ్రామంలో హోర్ట్స్ అఫ్ఫైర్స్,హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు,గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బ్రదర్,ఎజ్రా శాస్త్రితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కృషి చేస్తున్న గడ్డం సామ్యూల్ జాషువా వారి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ప్రోత్సాహకరమైనవి అన్నారు. స్వయం ఉపాధితో మహిళలు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి అన్నారు. హెూప్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు గడ్డం సామ్యూల్ జాషువా మాట్లాడుతూ 2018లో సంస్థను ప్రారంభించి ఇప్పటివరకు 350 తాగునీటి బోర్లను నిర్మించినట్లు తెలిపారు. అలాగే మహిళలకు సుమారు 10వేల కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అమెరికా దేశానికి చెందిన పలువురు హెూప్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థకు దాతలుగా ఉన్నారని వారు చేసే దాతృత్వంతో భారతదేశంలోని పేదలకు అభివృద్ధికి సహకారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు అక్కిశెట్టి ప్రసాద్, కోనేటి హనుమంతరావు, అలవాలగంగిరెడ్డి, తమ్మిన సాంబ, పద్దం వెంకటకృష్ణ, బుడిపిటి చిరంజీవి, ఎంపీటీసీ సున్నం సురేష్,పులగం సుబ్బారెడ్డి, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,హెూప్స్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జోసెఫ్,కారం సుజాత, పొడపాటి దుర్గారావు మొడియం రమేష్, కార్యదర్శి ప్రసాద్ బాబు, పలు శాఖల అధికారులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఇఓ రామారావు సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే రోషన్ కుమార్



**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం విద్యాశాఖ అధికారి పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కంటా రామారావు లింగపాలెం మండల విద్యాశాఖకు 2017 నుండి వారు చేసిన సేవలను మరువలేని వని కొనియాడారు.

వారి మిగిలిన జీవితం సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ పల్లి శ్రీను,ఎంపీడీవో కె.వాణి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు, ఐటిడిపి తాతిన రాధాకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు గారపాటి బుజ్జయ్య, సింగగూడెం సొసైటీ అధ్యక్షులు మోరంపూడి మల్లికార్జునరావు, అధిక సంఖ్యలో కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ లో ప్రమాదాల నివారణకు పోలిశెట్టి రూ.1 లక్ష సహకారం



**మొగల్తూరు, మేజర్ న్యూస్:**తీర ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పేరుపాలెం బీచ్‌లో తరచూ ప్రమాదాలు జరిగి ఎంతోమంది యువకులు మరణిస్తున్నారు.ముఖ్యంగా దూర ప్రాంతాలనుండి వస్తున్న విద్యార్థులు ఈ ప్రమాదాలకు గురవుతున్నారు. బీచ్‌లో ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ చర్యలు చేపడుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసేందుకు జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్ రూ లక్ష సహకారం అందించారు. గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి శ్రీ వేదకు చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమంలో మొగల్తూరు ఎస్సై వాసు, పలువురు పోలీస్ సిబ్బంది, జనసేన కార్యకర్తలు ఉన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద ధర్నా



**భీమవరం / నరసాపురం,మేజర్ న్యూస్:** చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద గురువారం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతూవ్యవసాయం తరువాత చేనేత ప్రధాన వృత్తిగా ప్రసిద్ధి చెందిన పరిశ్రమ. కార్పోరేట్ విధానాల వలన సంక్షోభంలో చిక్కుకున్నది తత్ఫలితంగా చేనేత కార్మికులు ఆకలిచావులు ఆత్మహత్యలకు బలవుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేతపై జి.ఎస్.టి. వేయటంతో చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడింది. కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి. తగ్గించానని చెపుతున్నా చేనేతపై తగ్గించకపోవటం చాలా బాధాకరం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేతకార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు జరుపుతానని చెప్పి14 నెలలు గడిచినప్పటికీ అమలు జరగడంలేదని, అదేవిధంగా చేనేత కార్మికులకు సంవత్సరానికి 25వేల రూపాయలు ఇస్తానని ప్రకటించి అమలు జరగలేదని వెంటనే అమలు చేయాలని ప్రతి చేనేత కార్మికునికి ఉపవృత్తుల వారికి 25 వేల రూపాయలు స్కీములు అమలు జరపాలని డిమాండ్ చేశారు.ప్రతి చేనేత కార్మికునికి ఉపవృత్తుల వారికి 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు జరపాలని సహకార సంఘాలకు చెల్లించాల్సిన 176 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిదజోగేశ్వరరావు, అధ్యక్షులు చల్ల వీరభద్రుడు,తాళ్ళ కుమార్ స్వామి,గుడిమెట్లమలేశ్వరరావు,కాసా కోటెశ్వరరావు, వాసా నాగరాజు,వరదబసవ కోటయ్య,నీలా మహదేవ రావు,వీర కొటివీరయ్య, వాసా రామ లింగం తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దంత కళాశాల విద్యార్థులచే ర్యాలీ






**ఏలూరు,మేజర్ న్యూస్:** భారత ఐక్యతకు నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ,విద్యార్థులు గురువారం శనివారపుపేట గ్రామం నుంచి సెయింట్ జోసెఫ్ దంత కళాశాల ఆవరణ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు దేశ ఐక్యత, సమగ్రత ,దేశభక్తి సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. భారత రాజ్యాంగం రాజ్యములో ఐక్యతతో పాలించి పాత్రను ప్రతిబింబించే నినాదాలతో ప్లే కార్డులతో ర్యాలీని నిర్వహించారు. అధ్యాపకులు ప్రసంగిస్తూ సర్దార్ పటేల్ చూపించిన ఐక్యత మార్గంలో భక్తి విద్యార్థిని అనుసరించాలని ప్రేరణ ఇచ్చారు. విద్యార్థులు పటేల్ సేవలకు ఆయన తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమాన్ని కళాశాలకరస్పాండెంట్ ,సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ ప్రారంభించారు. కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫిలిక్స్,ప్రిన్సిపాల్ఎన్ స్లీవరాజుపాల్గొన్నారు విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈర్యాలీలోఅధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

## చలమల శెట్టి సునీల్‌ను పరామర్శించిన కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు



**మచిలీపట్నం/నరసాపురం, మేజర్న్యూస్** : ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయవేత్త చలమలశెట్టి సునీల్ తండ్రి సురేంద్రనాథ్ స్వర్గస్తులయ్యారు. గురువారం కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు కృష్ణ జిల్లా, మచిలీపట్నంలో వారి స్వగృహానికి వెళ్లి సురేంద్రనాథ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సునిల్,వెంకటేశ్,అనిల్‌లను,ఇతరకుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మెన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు సోదరి కొవ్వలి ఫౌండేషన్ ట్రెజరర్ కొవ్వలి జయలక్ష్మి ,సంకు భాస్కర్ నాయుడు,చెక్కల సత్యదేవ్ తదితరులు.

## భోజన పధకాన్ని పరిశీలించిన తాసిల్దార్ సత్యనారాయణ



**నర్సాపురం ,మేజర్న్యూస్** : పట్టణంలోని ఎస్ ఎన్ ఎస్ మున్సిపల్ హై స్కూల్ (లెనిన్ హై) స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణను తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ పరిశీలించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ నాగరాణి, ఆర్డీవో దాసిరాజు ఆదేశాలపై తనిఖీ నిర్వహించినట్లు అంతా పారదర్శకంగా సాగుతుందని తాసిల్దార్ వెల్లడించారు. విద్యార్థిని విద్యార్థులను కలసి మధ్యాహ్నం భోజనం పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పంపిణీ విధానం అంతా సజావుగా సాగుతుందని ప్రభుత్వం వారు పెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఎంఎస్ మున్సిపల్ హై స్కూల్ లో 478 మంది విద్యార్థినీ విద్యార్థులు మధ్యాహ్నం భోజన పథకంలో సంతృప్తిగా భోజనాలు చేస్తున్నామని తాసిల్దార్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెద్దిరాజు,ఉపాధ్యాయులు పీడీ హరికృష్ణ,శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ ఎఫైర్ - హెూప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం





**- మమత మల్టీ స్పెషాలిటీ ,జాగృతి కంటి ఆసుపత్రుల సేవలు**

**- శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి**

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** హార్ట్స్ ఎఫైర్ – హాప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, జాగృతి కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు చిర్రి బాలరాజు, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బ్రదర్ ఎజ్రా శాస్త్రి, హెూప్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు గడ్డం సామ్యూల్ జాషువాతో కలిసి ప్రారంభించారు. ఈ మెగా వైద్య శిబిరం నందు మమతా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ సర్జరీ, లేప్రోస్కోపీ, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, నెఫ్రాలజీ, యూరాలజీ వంటి సేవలను అందించారు. వచ్చిన రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. జాగృతి కంటి హాస్పిటల్ వారు కంటి పరీక్షలు చేసి ఉచితంగా కళ్ళజోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జాగృతి హాస్పిటల్స్ సంయుక్తంగా ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నారని హాస్పటల్ యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మమత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ సీఈవో వల్లూరి రవితేజ, డాక్టర్ శ్రవణ్ చంద్ర, డాక్టర్ మల్హోత్రా,డాక్టర్ జోష్ణ రాణి,డాక్టర్ రామంజి నాయక్, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రవణ్, హాస్పటల్స్ పిఆర్వో శ్రీరామ్,వైద్యులు సిబ్బంది వైద్య సేవలుఅందించారు. వైద్య శిబిరం నందు శాసనసభ్యులు బాలరాజు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,సొసైటీ అధ్యక్షులు అక్కిశెట్టి ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ కోనేటి హనుమంతరావు, అలవాల గంగిరెడ్డి, తమ్మిన సాంబ, పద్దం వెంకటకృష్ణ, బుడిపిటి చిరంజీవి, బొర్ర సురేష్, కలపాల రాము, దుసర సన్యాసి, పులగం సుబ్బారెడ్డి, పోడపాటి దుర్గారావు, కారం సుజాత, ఎంపీటీసీలు నాలి శ్రీనివాస్, సున్నం సురేష్, మొడియం రమేష్, హెూప్స్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జోసెఫ్, వైద్యులు, సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ దంపతులు



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయానికి హైకోర్టు న్యాయమూర్తి రఘునాథ్ తిలహరి దంపతులు గురువారం సాయంత్రం విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేషవస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. దేవాలయ ఈవో ఎన్‌వివిఎస్ఎన్ మూర్తి స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో ఆలయ సిబ్బంది, ఎస్సై సుధీర్, సిబ్బంది ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయం వైపు రైతలను ప్రోత్సహించాలి






**- తీర్చిదిద్దడంలో మహిళలు 'నేచర్ వారియర్'గా బాధ్యతలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భవిష్యత్తు తరాలకు రసాయానిక రహిత ఆహారాన్ని అందించడానికి 'ప్రకృతి వ్యవసాయం' ఒక్కటే మార్గమని, జిల్లాను ప్రకృతి వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దేందుకు 'నేచర్ వారియర్' బాధ్యతలను మహిళలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానికఐ.ఏ.డి.పి.హాలులో గురువారంప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జిల్లాను ప్రకృతి వ్యవసాయ హబ్ గా తీర్చిదిద్దడంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ రూపకల్పన ప్రకృతి వ్యవసాయం ద్వారానే సాధ్యమన్నారు. ప్రకృతి వ్యవసాయం అంటే ప్రకృతిని కాపాడడమేనన్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మరల్చి ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించేందుకు ప్రతీఒక్కరూ, ముఖ్యంగా మహిళలు కృషిచేయాలన్నారు. మహిళలు తలచుకుంటే చేయలేనిది ఏదీ లేదని,వారిపై నాకు ఆ నమ్మకం ఉందన్నారు. అందుకే ఇంతటి బృహత్తరమైన బాధ్యతను వారి భుజాలపై ఉంచుతున్నానని, నా నమ్మకాన్ని వారు వమ్ముచేయరన్న నమ్మకం తనకుందన్నారు. ఇంతటి మహాయజ్ఞంలో పాల్గొనే మహిళలలను'నేచర్ వారియర్'గా పిలుస్తున్నామన్నారు. 'పాత కాలంలో ఏం చేశామో, ఇప్పుడు అదే దిశగా మళ్లీ సాగబోతున్నాం. వ్యవసాయం అనేది మన రక్తంలో ఉంది,ఇది మీకు కొత్త విషయం కాదు. పెద్ద ఛాలెంజ్ ఉండొచ్చు,కానీ మేము మిమ్మల్ని ఒక రైతుగా కాకుండా ఒక లీడర్గా చూస్తున్నాం.

మీరు వారియర్స్ అంటే నేచర్ను కాపాడటానికి పోరాడే వారు. భూసారం, పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరించాలి నేర్చుకోవడం కోసం మేము మిమ్మల్ని నేచురల్ వారియర్స్ అంటున్నాం," అని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో 117 మంది ఎంపికయ్యారు. వారు ఏలూరు జిల్లా నేచురల్ ఫార్మింగ్ను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించనున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేష్, వ్యవసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలను సాధారణ ప్రసవాలకు ప్రోత్సహించాలి



**- పిహెచ్‌సిల సిబ్బందికి జిల్లా వైద్య అధికారి డా.అమృతం ఆదేశం**

**కొయ్యలగూడెం రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని,డెలివరీ అయిన తల్లి బిడ్డకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డాక్టర్ పి.అమృతం అన్నారు. బయ్యనగూడెం ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్ ఎం. గీతారాణితో మాట్లాడుతూ హాస్పిటల్‌కి. వచ్చే రోగుల సంఖ్య పెరగాలని, రోగులకు అందుతున్న చికిత్సపై రోగులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ నందు అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించాలని అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. హాస్పిటల్ నందు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవో రామచంద్ర కుమార్‌కు పదోన్నతి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమరేశ్వర స్వామి దేవస్థానం ఆలయంతో పాటు నియోజకవర్గంలోని పలు ఆలయాలకు ఈవోగా కొనసాగుతున్నఆర్ వీవీఎస్ రామచంద్ర కుమార్‌కు ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.

గ్రేట్–3 ఈవోగా పని చేస్తున్న ఆయనకు గ్రేడ్ –2ఈవోగా పదోన్నత కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి లభించడంపై ఈవో రామచంద్ర కుమార్‌కు ఆలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**- సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు**



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** రైతులకు అన్ని విధాల సహకారాలు అందించాలని చైర్మన్ పోలిన శ్రీనివాసరావు అన్నారు. స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం నందు,రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, అన్ని విధాలుగా రైతులకు కావలసిన వ్యవసాయ పరికరములు, అందుబాటులోకి తెచ్చినట్టు, సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు తెలిపారు, గురువారం ఉదయం నుంచి సొసైటీలో, రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేశారు. మన సొసైటీలో ట్రాలీలు,వివిధ సైజులలో బరకాలు, బ్యాటరీ స్ప్రేయర్లు, గ్యాస్ కనెక్షన్లు,సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాలలో గోడౌన్ల ద్వారా రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ వినియోగించుకోని తద్వారా సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చిలుకూరి సూర్యవతి ధర్మారావు, లక్క బత్తుల మహేశ్వరి,సొసైటీ కార్యదర్శి, నల్లూరి శ్రీ కిషోర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,మండల ఐ టిడిపి అధ్యక్షులు ఏపూరి కిషోర్, తిమ్మాపురం ఎంపిటిసి సభ్యులు కొయ్యలముడి వెంకట సరిత రామ్మోహన్ రావు, ఘంట శ్రీనివాసరావు, కొయ్యలముడి రాంబాబు,రైతులు,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి మోదీ ప్రభుత్వం చేయూత : బిజెపి నేత రాజశేఖర్



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వలన గ్రామీణ ప్రాంతాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయని బిజెపి సీనియర్ నాయకులు రూరల్ మండల పర్యవేక్షకుడు మల్లెపూడిరాజశేఖర్ అన్నారు. గురువారం నూజివీడు మండలం దేవరగుంటలో మండల పార్టీ అధ్యక్షులు నక్కా నాగశివ అధ్యక్షతన ఆత్మ నిర్భర్ భారత్ ప్రవాస యోజన కార్యశాల జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతు ఇంటింటా స్వదేశీ ప్రతీ ఇంట స్వదేశీ నినాదంతో ప్రజలవద్దకు పార్టీ శ్రేణులు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో పార్టీమండలమాజీఅధ్యక్షుడు ,రఘునాథ స్వామి ఆలయ కమిటీ సభ్యుడు నక్కా శ్రీనివాసరావు,కుంపటి రంగారావు, పార్టీ ఉపాధ్యక్షుడు నెక్కలపు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మరీదు శ్రీకాంత్, గొల్లపల్లి ప్రసన్నరాజు, పులిరాజు,బొర్రా రాము, నాగార్జున తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

– నూజివీడులో బిజెపి కార్యశాల – నూజివీడు పట్టణంలో ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా పట్టణ బిజెపి ఆధ్వర్యంలో కార్యశాల జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ఇంచార్జ్ దొడ్డా నాగరాజు మాట్లాడుతూ స్వదేశీ అనేది నినాదం కాదు మన జీవన విధానమని మన దేశంలోని తయారైన వస్తువులను ప్రోత్సహించాలనే ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాన్ని ప్రజలోకి తీసుకువెళ్ళాలనీ కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు మాట్లాడుతూ ఆత్మనిర్భర భారత్ లక్ష్యంవికసిత్ భారత్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎం.రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షురాలు శివరాజు వసుంధరదేవి,జిల్లా కోశాదికారి, కూటమి సమన్వయ కర్త మాటూరి రవికాంత్ , కొండయ్య సత్రం చైర్మన్ మాటూరి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి దోసపాటిమల్లిఖార్జునజగదీష్,అంబటి మల్లేశ్వరరావు ,రాజేంద్రప్రసాద్, సాయిన సత్యనారాయణ,బుర్రే శ్రీఖర్, సూర్య ప్రకాష్ కుమార్ పార్టీ పదాధికారులు బీజేపీ క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌తో మద్య నిషేధ ఆబ్కారీ ఇన్చార్జి అధికారి ప్రసాద్ రెడ్డి భేటీ



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఇంచార్జ్ జిల్లా మద్య నిషేధ ఆబ్కారీ అధికారి ఆర్.వి ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ మత్తు పదార్థాలు అమ్మకం, వినియోగం ఉండరాదని, క్షేత్రస్థాయిలో గట్టి నిఘ ఉండాలని ఆదేశించారు. ఆర్.వి ప్రసాద్ రెడ్డిని పశ్చిమగోదావరి జిల్లాకు ఇన్చార్జి జిల్లా మద్య నిషేధ ఆబ్కారీ అధికారిగా నియమిస్తూ ఆ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంతవరకు ఇన్చార్జి జిల్లా మద్య నిషేధ ఆబ్కారీ అధికారిగా వ్యవహరించిన ఏలూరు అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ప్రభు కుమార్ నుండి ఆర్.వి ప్రసాద్ రెడ్డి చార్జి తీసుకోవడం జరిగింది.

## ఆటో బోల్తాపడి నలుగురికి గాయాలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** నగరంలోని తంగెళ్లమూడి రోడ్డులో గల సూర్య కన్వెన్షన్ హాల్ రోడ్లో గురువారం మధ్యాహ్నం ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు గాయాల పాలయ్యారు.

స్థానికులు వెంటనే ఆటోను సరి చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారు ఆటోని నడుపుతున్న వారు కూడా మద్యం మత్తులో ఉండడం వల్ల ప్రమాదం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. కుడివైపున ఏలూరు కాలువ ఉంది. కానీఆటో ఎడమవైపు పడడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైభవంగా ఫ్రెషర్స్ డే





ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. 2025 – 26 విద్యాసంవత్సరంలో డిగ్రీ వివిధ కోర్సుల్లో చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ డిగ్రీ ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు రాబోవు మూడు సంవత్సరాల్లో అనుసరించవలసిన ప్రణాళికను వివరించారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి కళాశాల పాటుపడుతుందని అన్నారు. ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన సీనియర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నిర్మలా కుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాకారం కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిపిడిసి కార్యదర్శి ఇరదల రఘుబాబు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్ కే అజయ్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక అవసరాలకు తగిన ఏఐ లాంటి కోర్సులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలు విద్యార్థులకు అందిస్తున్నాయని అన్నారు.సీనియర్ అధ్యాపకులు వి వెంకట్రావు, డాక్టర్ ఎం రాంబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమాన్ని డాక్టర్ పి ఆర్ కావ్య శ్రీ సమన్వయం చేశారు.అనంతరం మధ్యాహ్నం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు కే రమేష్, టీవీఎస్ పద్మావతి, డాక్టర్ ఎం విజయకుమార్, ఎస్ పరమేశ, ఎం కృష్ణ చైతన్య,ఎస్ సుస్యలత, డి సుజాత, జె మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గ్రామ అధ్యక్షులు గంటా వాసుకు మాతృమూర్తి వియోగం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మాజీ ఏ ఎమ్ సి డైరెక్టర్,పెనుమంట్ర గ్రామ టిడిపి అధ్యక్షులు, గంటా వీర వెంకట శ్రీనివాస్ మాతృమూర్తి గంటా రామ సీత బుధవారం తుది శ్వాస విడిచారు. ఆమెకు ఇద్దరు కుమారులు, భర్త రామ తులసి రావు ఉన్నారు. కుమారుడు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు అత్యంత సహితుడుగా వ్యవహారిస్తున్నారు. మృతి వార్త వినగానే ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు రామ సీతామృతదేహానికి పుష్ప గుచ్ఛా నుంచి నివాళులర్పించారు. ఆయన వెంట తెలుగుదేశం మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ, నరాలశెట్టి వెంకటేశ్, ఎస్సీ సెల్ నాయకులు సన్నమండ్రా సుధాకర్,తేతలి గురెడ్డి, మాజీ సర్పంచ్ గండి వెంకట శ్రీనివాసరావు, యార్రా రాధేయగోపాల్, సొసైటీ అధ్యక్షులు ఎం. సురేష్, కండిబోయిన శ్రీనివాస్, తదితరులు రామ సీత మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.

## వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే బడుగులకు న్యాయం



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇటీవల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన పడిగి అంజిని గురువారం ఘనంగా సన్మానించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వైసీపీ నాయకులు అందరూ రాయంకుల ఆధ్వర్యంలో అంజిని ఘనంగా సన్మానించారు. ఎస్సీ,ఎస్టీ, బడులు, బలహీన వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో రాయకుల సత్యనారాయణ,జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ, కామవరపుకోట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ నానాది సాగర్ కిరణ్,మెరుగు బాబురావు,శిరిశెట్టి సిద్ధిరా, యానాద్రి పీటర్, మానుకొండ దేవరాజు,తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, బొల్లు సత్యనారాయణ, సుధా, రాజకుమార్, అచ్చయ్య, రోహిత్, ప్రశాంత్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాట్నాలమ్మ దేవస్థానం హుండీల ఆదాయం రూ.14 లక్షల 56 వేల 54





**పేదవేగి,మేజర్‌న్యూస్ :** రాట్నాలగుంటలో వేంచేసిన శ్రీ రాట్నాలమ్మ వారి ఆలయంలో గురువారం దేవాలయ ముఖ మండపంలో హుండీల లెక్కింపు జరిగింది. రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానంలో హుండీలు లెక్కించగా 86 రోజులకు వచ్చిన సొమ్ము రూ.14,56,054లు అని ఆలయ ఈవో ఎన్ సతీష్ కుమార్ తెలిపారు.ఈ హుండీల లెక్కింపుకి ప్రత్యేక అధికారిగా దేవదాయా ధర్మదాయ శాఖ ఏలూరు డివిజనల్ ఇన్స్పెక్టర్ చల్లా ఉదయ బాబు నాయుడు వ్యవహరించారు.ఆలయ చైర్మన్ మన్నే శ్రీనివాసరావు పర్యవేక్షణలో భక్తులు ,గ్రామ పెద్దలు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులకు నిత్యవసరాలు పంపిణీ





**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్** : మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టాన్ని గురి అయినమండలంలోని కొప్పర్రు, దర్భరేవు, మల్లవరం గ్రామ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను గురువారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. తుఫాను ప్రభావిత కుటుంబాలతో పాటు వేట నిషేధం కారణంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు బియ్యం, కందిపప్పు, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళదుంపలు వంటి నిత్యా వసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకార నాయకులు వారికి అండగా నిలబడ్డ నర్సాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు.ఈకార్యక్రమంలో బొమ్మిడి సునీల్, పోలిశెట్టి శ్రీనివాస్,జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంత రావు, మల్లవరం సర్పంచ్ సంధి సుజాత, వాతాడి కనకరాజు,రావూరి సురేష్ ,పిప్పల సత్య సంధి నర సింహారావు,పోలిశెట్టి బుల్లి సత్యం, జనసేన,టిడిపి,బిజెపి నాయకులు, కార్యకర్తలు,జనసైనికులు పాల్గొన్నారు.

## మెట్ట ప్రాంత సమస్యలపై దృష్టి పెట్టాలి

### : టిడిపి నేత దాసరి శేషు



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్:** మెట్ట ప్రాంత సమస్యలపై నూతన ఏఎస్.పిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్.సుస్మితతో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు చర్చించారు. గురువారం ఏ.ఎస్.పి సుస్మిత కార్యాలయంలో వారు కలిశారు. శేషు ఆమెకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏ.ఎస్.పి సుస్మితతో దాసరి శేషు మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో గత ప్రభుత్వం నిర్వాకం వలన కొన్ని సమస్యలు అక్కడక్కడే ఉన్నాయని వాటిలో ముఖ్యంగా గంజాయి,దొంగ నోట్లు,బహిరంగ మద్యపానం, చైన్ స్నాచింగ్ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. దీనిపై ఏఎస్పి సుస్మిత కచ్చితంగా శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీఉండదని తెలిపారని ఆయన మీడియాకు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో శ్రీనివాసపురం సొసైటీ ప్రెసిడెంట్ గంధం గోపాలకృష్ణ, మండల తెలుగు రైతు అధ్యక్షులు ఎలికె ప్రసాద్,తాళ్లూరి వెంకటేశ్వర రావు, పులపాకుల ప్రసాద్,కొప్పుల రాంబాబు,బల్లే సత్యనారాయణ, తదితరులున్నారు.

### ఇంటి స్థలాలు పొందినవారు

## తక్షణమే ఇళ్లు నిర్మించుకోవాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** జంగారెడ్డిగూడెం మండలంలో గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు పొందినవారు ఖాళీ స్థలాల్లో ఇంటి నిర్మాణాలు వెంటనే చేసుకోవాలని తహసిల్దార్ స్లీవా జోజి అన్నారు.

మండలంలోని లక్కవరం గ్రామంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ స్లీవా జోజి పాల్గొని గతంలో ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఒకవేళ ఎవరైనా ఇంటి నిర్మాణాలు చేసుకొనక పోతే వారి ఇంటి స్థలాలు రద్దు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులతో పాటు గ్రామ టిడిపి అధ్యక్షులు గద్దే వెంకట సుబ్బారావు, హౌసింగ్ ఏఈ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ ఎంఈఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులుగా నాగరాజు,విఘ్నేష్





**జంగారెడ్డిగూడెంమేజర్న్యూస్** : జంగారెడ్డిగూడెం పాత మునిసిపల్ ఆఫీస్ వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏపీ ఎంఈఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సోమయ్య డిమాండ్ చేశారు.గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపీ ఎంఈఎఫ్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏపీ ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సోమయ్య ఆధ్వర్యంలో నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఏపీ ఎంఈఎఫ్ జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ అధ్యక్షుడిగా రేలంగి నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా కూనపాముల విఘ్నేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గంకృషి చేయాలని సోమయ్య కోరారు. అనంతరం నూతన కార్యవర్గానికి సోమయ్య శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జ్వాలాతోరణం



**పాలకొల్లు,మేజర్న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు గురువారం రాత్రి జ్వాలాతోరణం జరిగింది,ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావుచే విగ్నేశ్వర స్వామి పూజ మహన్యాసం పూజలు అభిషేకములు జరిగినవి,మద్దూరు సూరిబాబుఅభిషేకం పండి ఇట్వారు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, ధర్మకర్తలు పినిశెట్టి శ్రీనివాస్,బాసిన సత్యనారాయణ, హెూత ప్రవలగారు, కొండ్రెడ్డి సూరిబాబు,నీలాపు సింహాచలం, నేలపు బని మొదలవారి పూజా కార్యక్రమం నందు పాల్గొన్నారు. ఆలయ సూపర్డెంట్ వాసు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయికి మేధా స్కూల్ విద్యార్థి ఎంపిక




**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్** : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని మేధా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఎన్.మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమవిద్యార్థి అయినటువంటి బి.ధరణి అండర్ 14 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో విజయం సాధించడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. శ్రీకాకుళంలో నిర్వహించే పోటీలలో పాల్గొని విజయం సాధించి స్కూల్కు మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షిస్తున్న మన్నారు.. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇష్టమైన క్రీడల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహించాలని కోరారు. ప్రతిభ కనబరిచిన ధరణిని ప్రిన్సిపాల్వి.ధనరాజ్వ్యాయమ ఉపాధ్యాయులు వి.శ్రీనివాసులు అభినందించారు.

## అధునాతన విద్య అధ్యయనానికి సింగపూర్ పయనం

### - రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుర్రం గంగాధర్



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్** : రాష్ట్రంలోని విద్యా ప్రమాణాల మెరుగుదలకు సింగ పూర్లోని అధునాతన విద్య విధానాన్ని అధ్యయనం చేయటానికి రాష్ట్ర ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీత, జువాలజీ అధ్యాపకుడు గుర్రంగంగాధర్ ఎంపిక య్యారు. గుర్రం గంగాధర్ బుట్టాయి గూడెం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ప్రభుత్వం ఈనెల 27 నుండి వచ్చేనెల 2 వరకు వారం రోజులు పాటు సింగపూర్ అదనాతన విద్యా విధానాన్ని అధ్యయనం చేయటానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి పంపిస్తున్నారు.ఈసందర్భంగా గంగాధర్ని జిల్లావిద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మిమ్మ,మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు జువాలజీ అధ్యాపకులు గుర్రం గంగాధర్ని అభినందించారు.

# ఓస్లో సైన్స్ పార్క్‌ను సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్






**ఓస్లో-నార్వే,/ఏలూరుమేజర్‌న్యూస్:** నాలెడ్జ్ ఎక్స్చేంజ్" ప్రోగ్రాంలో భాగంగా నార్వేలో పర్యటిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర భారత ఎంపీల బృందం బుధవారం ఉదయం ఓస్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న నార్వేజియన్ డే కేర్ సెంటర్ ను సందర్శించారు. డే కేర్ అనేది నార్వేలో పిల్లలకు హక్కుగా అమలు చేస్తున్న విషయాన్ని, డే కేర్ వ్యవస్థ నడుస్తున్న తీరును అక్కడి సిబ్బంది ఎంపీలకు వివరించారు. ఆనంతరం ఓస్లో మేయర్ "అన్నే లిండ్‌బో"తో సమావేశమై పట్టణ పరిపాలన, పరిశుభ్రత, పన్నుల విధానంలో అనుసరిస్తున్న పద్ధతులను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం సమయంలో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, మీడియా సైన్స్, హెల్త్, క్లైమేట్, ఎనర్జీ, నానోటెక్నాలజీ వంటి రంగాలకు చెందిన 300కు పైగా కంపెనీలున్న ఓస్లో సైన్స్ పార్క్ ను ఎంపీల బృందంసందర్శించింది. ఆవిష్కరణలకు తోడ్పడటం, పరిశోధనల ను వాణిజ్యీకరించడం, వృద్ధి చెందుతున్న కంపెనీలను మరింత ప్రోత్సహిస్తున్న విధానాలను అధికారులు, సంస్థల ప్రతినిధులు భారత ఎంపీలకు వివరించారు. అనంతరం భారత ఎంపీల బృందం బుధవారం సాయంత్రం నార్వేలోని మరో ప్రధాన నగరమైన ట్రోంసోకి పయనమయ్యారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన

**- ఇలపర్రులో 'పల్లెపల్లెకు మన పితాని'లో 'సత్యనారాయణ'**



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగిస్తున్నామని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఇలపర్రులో పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికే పల్లెపల్లెకు మన పితాని కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజల సమస్యలను ముఖాముఖిగా అడిగితెలుసుకుని, సమస్యలు పరిష్కరిం చేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల టిడిపి అధ్యక్షుడు గుత్తుల లోకేశ్వరరావు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కేతా సత్తిబాబు, గ్రామ సర్పంచ్ దండు పద్మావతి, మండల జనసేన అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎమ్మార్వో జి. అనిత కుమారి, వ్యవసాయ అధికారిని పి. స్పందన,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలకు స్థల సేకరణ చేయండి : ఎమ్మెల్యే రోషన్



**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** చింతలపూడి నియోజక వర్గం లోని అన్ని గ్రామాలలో ప్రజల అభ్యర్థన మేరకు స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించవలసిందిగా ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తహసిల్దార్లను ఆదేశించారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ గురువారం నియోజ కవర్గంలో జంగారెడ్డి గూడెం, కామవ రపుకోట, లింగపాలెం, చింతలపూడి మండలాల తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్ నిర్వహించారు. అనేక గ్రామాలలో స్మశాన వాటికలు లేకపోవడంవలన రోడ్లు పక్కనే అంతిమ సంస్కారాలు చేస్తున్నారని, ఇది బాధా కరమని పేర్కొన్నారు. గ్రామాల్లో స్మశాన వాటికల కోసం స్థలం కేటాయింపుపై దృష్టి సారించాలని ఆదేశించారు.

# భారత్‌లో కూడా పెట్టుబడిదారులు కొమ్ముకాసే ప్రభుత్వాలు


**- సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీ రాఘవులు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కొద్దిమంది వ్యక్తుల దగ్గర పోగుబడిన సంపద పెట్టుబడుదారి విధానం పతనానికి దారితీస్తుందని సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీ రాఘవులు అన్నారు. ప్రపంచ పరిణామాలు సోషలిజం అనివార్యం అనే అంశంపై రాష్ట్ర సదస్సు జరిగింది. సదస్సు ప్రారంభ సందర్భంగా ఏలూరు సెంటర్ నుండి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట కళ్యాణ మండపం వరకు భారీ ప్రదర్శన జరిగింది. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన సదస్సుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు అధ్యక్షత వహించారు. సదస్సు ప్రారంభం లో సిఐటియు పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల బాబురావు చిత్రపటానికి రాఘవులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సదస్సుకు హాజరైన కార్మిక వర్గం బాబురావు చిత్రపటానికి జోహార్లు అర్పించారు రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాఘవులు మాట్లాడుతూ పెట్టుబడిదారీ విధానం పేదల పొట్టలు కొట్టి కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లో బంధిస్తుందని నేటి ప్రపంచ పరిణామాలు ఇందుకు ఉదాహరణగా ఉన్నాయని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్పొరేట్ సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు నిన్న జరిగిన న్యూయార్క్ మేయర్ ఎన్నికలు ద్వారా ప్రజలు తమ సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో గెలిచిన జోహారాన్ మందాని కమ్యూనిస్ట్ అనిట్రంప్ పెడబొబ్బలు పెట్టినా ప్రజలు విస్పష్టమైన తీర్పు ఇచ్చి సంపద ప్రజల సొత్తని ప్రపంచానికి చాటారని. భారతదేశంలో కూడా బడా పెట్టుబడిదారులు కొమ్ముకాసే ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని చెప్పారు. ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయవాడ మాజీ డిప్యూటీ మేయర్ వి ఉమామహేశ్వరరావు ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి జివిఎల్ నరసింహారావు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రవికుమార్ జనవిజ్ఞాన వేదిక పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ రమేష్ ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రవి కిషోర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ సిఐటియు నాయకులు జి రాజు పి భారతి కే పోచమ్మ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం బోర్డు మార్చరా ?

**- పదవి విరమణ చేసిన అధికారి పేరు ఇంకా అవసరమా ?**


నోటీసు బోర్డు
సమాచార హక్కు చట్టం - 2005
కార్యాలయం పేరు : మున్సిపల్ కార్యాలయం జంగారెడ్డిగూడెం
కమీషనర్ : శ్రీ వెంకటరమణ మొదటి అప్పిలేట్ అధికారి సెల్: 7702333469
మేనేజరు : శ్రీ ఎస్.వి.వి. సత్యనారాయణ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి సెల్: 9059468790
సీనియర్ అసిస్టెంటు : శ్రీమతి జె. శ్రీరమణి సహాయక పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి సెల్: 7013698516
కార్యాలయము పనిచేయువేళలు : ఉదయం గం.10.30 ల నుండి సాయంత్రం గం. 5.00 ల వరకు
ఈ-మెయిల్ : nagar_jrg@yahoo.in
కమీషనర్
జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం కార్యా లయం వద్ద కమిషనర్ ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డులో సమాచార హక్కుచట్టం 2005 బోర్డులో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి ఎన్.వి.వి సత్యనారాయణ పదవీ విరమణ చేసి 2నెలలు అవుతున్నా ఈనాటికి ఆయన పేరు ఈ బోర్డులో ఉంచడంతో పలువురు ఆశ్చర్య పోతున్నారు. మేనేజ ర్‌గా విధులు నిర్వహించిన ఎన్.వి.వి సత్యనారాయణ పదవి విరమణ చేశారు. ఈ బోర్డులో మేనేజర్ ఎన్.వి.వి సత్యనారాయణ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి సెల్ 90594 68790 ఉంచారు. ఇదే బోర్డులో కమిషనర్ వెంకట రమణ,సీనియర్ అసిస్టెంట్ జె.రమణి పేర్లతో వారి ఫోన్ నెంబర్లతో బోర్డులో అలాగే ఎందుకు ఉంచారో ? పురపాలక సంఘం కార్యాలయానికి తెలియాల్సింద న్నారు. ఈ బోర్డులోని మేనేజర్ పేరు గురించి అడగటానికి గురువారం 'సూర్య' డివిజన్ ప్రతినిధి ఆయన కార్యాలయానికి వెళ్ళగా గంటకు పైగా వేచిఉన్నా ఆయన దర్శన భాగ్యం కలగలేదు. ప్రత్యేకంగా ఆయనకు ఛాంబర్ లేకపోవడంతో వచ్చినవారికి ఆయనతో మాట్లాడడానికి అవకాశం లభించడం లేదని పలువురు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా పదవీ విరమణ చేసిన మేనేజర్ స్థానంలో మరొకరిని నియమించి ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆగడాలలంకలో పేకాట స్థావరంపై దాడి : 9 మంది అరెస్టు

**భీమడోలు,మేజర్ న్యూస్ :** ఆగడాలలంకలో పేకాట నిర్వహిస్తున్న రహస్య స్థావరంపై భీమడోలు పోలీసుల దాడిచేశారు. ఒక పాడు బడినఇంట్లో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాటస్థావరంపై పోలీసులు బుధవారంఅర్ధరాత్రి దాటినతరువాత దాడులు నిర్వహించారు. ముందస్తుగా అందిన సమాచారం మేరకు రహస్యంగా దాడులు నిర్వహించినట్లు భీమడోలు ఎస్సై మదీనాభాషా తెలిపారు. దాడుల సందర్భంగా పేకాట ఆడుతున్న 9మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకొన్నామన్నారు. రూ.42వేల 700 నగదు తో పాటు, 52 పేక ముక్కలను స్వాధీన పర్చుకొన్నట్లు ఎస్సై తెలిపారు . కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలి

**- ఏ.ఎస్.పి సుస్మితకు జయ్యవరపు సూచన**



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జంగా రెడ్డిగూడెం అడిషనల్ ఎస్.పిగా బాధ్యతలు చేపట్టిన ఆర్. సుస్మితను గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామ మూర్తి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి స్థానిక ఏఎస్.పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత పాలనలో పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన దేశ భవిష్యత్తుకువెన్నుముక అయిన యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలు అవ్వడమే కాకుండా,కొంతమంది దీనినివ్యాపారంగా మలుచుకొని యువతకు డబ్బు ఆశ జూపి వ్యాపారంలో దించటం వలన యువత భవిష్యత్తు అంధకారం అయిందని తెలిపారు.

దీనిపై దృష్టి పెట్టి అసాంఘిక కార్యకలాపాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, అదే విధంగా ఈ ప్రాంతంలో భూమి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటి మీద కూడా ప్రత్యేక దృష్టి సారించాల ని ఏ.ఎస్.పి సుస్మితను కోరారు. వీటిపై ఏ.ఎస్.పి సానుకూలం గా స్పందించారని టిడిపి నాయకులు జయ్యవరపు,కొండపల్లి తెలిపారు.